🌺 *కారుణ్య నియామకాలు-కొన్ని ముఖ్య ఉత్తర్వులు:*

🍀 కారుణ్య నియామకాల పునరుద్ధరణ ఉత్తర్వులు.
G.O.Ms.No.687 తేది:31-10-1977

🍀 కుటుంబంలో ఉద్యోగం ఎవరికి ఇవ్వాలి వివరణ ఉత్తర్వులు.
Govt.Memo.No.140733 తేది:14-11-2003

🍀 ఉగ్రవాదుల ఘాతుకాలు,అసాంఘిక శక్తుల దుశ్చర్యల వల్ల చనిపోయిన ఉద్యోగిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల కారుణ్య నియామక ఉత్తర్వులు.
G.O.Ms.No.443 తేది:28-10-2002

🍀 ఉద్యోగంలో ఉంటూ ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల కారుణ్య నియామక ఉత్తర్వులు.
Gov.Cir.Memo.No.41758 తేది:19-07-2007

🍀 7 సం॥ మించి ఆచూకి తెలియకుండా అదృశ్యమైన ఉద్యోగి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక ఉత్తర్వులు.
Govt.Cir.Memo.No.60681 తేది:12-08-2003

🍀 కారుణ్య నియామకాలకు కనిష్ట,గరిష్ట వయస్సు ఉత్తర్వులు.
G.O.Ms.No.759 తేది:06-10-2007

🍀 భార్య/భర్త కారుణ్య నియామక సంధర్భంలో గరిష్ట వయస్సు ఉత్తర్వులు.
G.O.Ms.No.144 తేది:15-06-2004

🍀 దత్తత తీసుకున్న పిల్లలకు కారుణ్య నియామక ఉత్తర్వులు.
G.O.Ms.No.612 తేది:30-10-1991

🍀అవివాహిత ఉద్యోగి చనిపోతే తమ్ముడు, చెల్లెలుకి కారుణ్య నియామక ఉత్తర్వులు.
Para 2(i) of G.O.Ms.No.612 తేది:30-10-1991

🍀 గుర్తింపు పొందిన ఎయిడెడ్ సంస్థలకు కారుణ్య నియామక పథకం వర్తిస్తుంది
G.O.Ms.No.113 తేది:06-10-2009

🍀 శాఖాధిపతి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి కనీస విద్యార్హ తగా పట్టభద్రుడై ఉండాలి.సబార్డినేట్ కార్యాలయాలలో కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ గా నిర్ణయించారు.
G.O Ms.No.612 తేది:30-10-1991

🍀 కారుణ్య నియామకాల పద్దతిలో రికార్డు అసిస్టెంట్ పోస్టు భర్తీ చేయకూడదు.
Govt.Memo.No.536/ser A/96,GAD  తేది:09-10-1996

🍀 ఉద్యోగం నుంచి పదవీ విరమణ చేసిన పెన్షనరు చనిపోయిన అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పథకం వర్తించదు.

Gov.Memo.No.618/ser.A/78-11,GAD తేది:17-12-1979

🍀 కారుణ్య నియామకాల క్రింద విధవరాళ్ళను వారు ఎక్కడైతే క్షేమంగా ఉండగలరో అక్కడ నియమించాలి.స్వంత జిల్లాలు,చనిపోయిన ఉద్యోగి పనిచేసిన స్థలము,ఏ జిల్లాలో అయినా ప్రెసిడెన్షియల్ ఆర్డరుకు లోబడి ఆమె కోరిన జిల్లాకు పోస్టింగు ఇవ్వవచ్చు.
Govt.Memo.No.28967/SG/2004-1,GAD, తేది:22-06-2004

🍀 కారుణ్య నియామకాలను నేరుగా నియమించే పద్ధతిగా (Direct Recruitment) పరిగణించరాదు.
G.O.Ms.No.151,GAD, తేది:22-06-2004

🍀 కారుణ్య నియామకం క్రింద, మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించు సందర్భంలో జిల్లాలో ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ ఖాళీ పోస్టులు లేనపుడు,ఆర్థిక సం॥లో 5 పోస్టుల వరకు సృష్టించుటకు జిల్లా కలెక్టర్ కు అధికారం ఉన్నది.అంతకు మించి పెంచవలెనంటే ప్రభుత్వ అనుమతి పొందవలసి ఉంటుంది.
G.O.Ms.No.427,GAD తేది:01-07-1991

🍁 *కారుణ్య నియామకాలు పారితోషకం చెల్లింపు  (EXGRATIA):*

ఉద్యోగంలో ఉంటూ మరణించిన ఉద్యోగి  కుటుంబ సభ్యులలో సంపాదనాపరులు ఎవ్వరూ లేనప్పుడు, కారుణ్య నియామకాలకు అర్హతగల వ్యక్తులు లేనపుడు,ఎటువంటి విద్యార్హతలు లేకుంటే, భార్య/భర్త కారుణ్య నియామక అవకాశాన్ని వినియోగించుకోనప్పుడు, కొన్ని షరతులకు లోబడి అట్టి కుటుంబానికి పారితోషకం చెల్లించే అవకాశం ప్రభుత్వం కల్పించింది.నష్టపరిహారం కార్యాలయపు డ్రాయింగ్ ఆఫీసరు డ్రా చేసి చెల్లించవచ్చును.
(G.O.Ms.No.166 GAD తేది:31-03-2005)

💥 నాల్గవ తరగతి ఉద్యోగులకు రూ.40,000
💥 నాన్ గజిటెడ్ అధికారులకు రూ.60,000
💥 గజిటెడ్ అధికారులకు  రూ.80,000

🍁 *కారుణ్య నియామకాలు-వాగ్దాన పత్రము:*

💥కారుణ్య నియామకాల ప్రథమ ఉద్దేశం,సర్వీసులో వుంటూ చనిపోయిన ఉద్యోగిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యులకు బ్రతుకుతెరువు కల్పించటం.అందువల్ల ఈ పథకం ద్వారా కారుణ్య నియామకం పొందిన వ్యక్తి,కుటుంబ సభ్యుల పోషణ భారం వహించాలి. కావున ఆ వ్యక్తికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం కల్పించే ముందు అతను/ఆమె నుండి వాగ్దానపత్రము పొందవలసి యున్నది.

💥అదేవిధంగా అనారోగ్య కారణాల దృష్ట్యా ఉద్యోగం చేయుటకు అనర్హులుగా నిర్ధారించిన ఉద్యోగిపై ఆధారపడి జీవిస్తున్న, కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించిన సందర్భాలలో కూడా, కుటుంబ సభ్యులను పోషిస్తానని, నిర్లక్ష్యం చేయనని వాగ్దానపత్రం తీసుకోవాలి. కుటుంబ సభ్యులను పోషించకపోయినా, నిర్లక్ష్యం చేసినా అతనిని ఉద్యోగం నుంచి తొలగించవచ్చును.

💥అలాంటి సందర్భాలలో ఆ ఉద్యోగిని సర్వీసు నుంచి తొలగించే ముందు, అతనిని సర్వీసు నుండి ఎందుకు తొలగించకూడదో అను విషయమై కారణాలు తెలుపమని నోటీసు జారీచేయాల్సి ఉంది. ఈ విషయమై CCA రూల్స్ 1991 తెలిపిన ప్రక్రియను అనుసరించాల్సిన అవసరం లేదు.

🔅అలాంటి సందర్భాలలో ఉద్యోగిని తొలగించు అధికారం సెక్రెటేరియట్ శాఖలలో పనిచేయు ఉద్యోగులైతే,సంబంధిత శాఖ కార్యదర్శి,ఇతరుల విషయంలో శాఖాధిపతి కలిగియున్నారు.
*Govt.Cir.Memo.No.58226-A/2002-2 GAD తేది:01-05-2001*

🌻 *సస్పెన్షన్లు-ప్రవర్తనా నియమావళి-CCA రూల్స్-పార్ట్-III:*🌻

🆘 FR-55 ప్రకారం సస్పెండు అయిన ఉద్యోగికి సస్పెన్షన్ కాలములో ఎలాంటి సెలవులు మంజూరు చేయకూడదు.

🚣సస్పెన్షన్ లో ఉన్న ఉద్యోగి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటూన్నట్లయితే అతనికి పదోన్నతి(Promotion) కల్పించటకు అవకాశము లేదని ప్రభుత్వం G.O.Ms.No.257 తేది:10-06-1999 ద్వారా తెలియజేసింది.

🆘 ప్రభుత్వ ఉద్యోగికి సస్పెన్షన్ కాలములో పదవీ విరమణ వయస్సు వచ్చినయెడల అతనిపై ఉన్న క్రమశిక్షణా చర్యలు పెండింగ్లో ఉన్న యెడల అట్టివానికి భంగం కలగకుండా ఆ ఉద్యోగిని పదవీ విరమణ గావించవలెను.
(G.O.Ms.No.64 F&P తేది: 01-03-1979)
(Section 3 of A.P.Public Employment of age of super annuation Act 1984)

🚣సస్పెన్షన్ లో ఉంటూ చనిపోయిన ఉద్యోగిపై క్రమశిక్షణా చర్యలు పుర్తిగాకుండా అసంపూర్తిగా ఉన్న సమయంలో సస్పెన్షన్ లో ఉన్న ఉద్యోగి చనిపోయిన యెడల,సస్పెన్షన్ కాలాన్ని డ్యూటీ క్రింద పరిగణించవలెనని ప్రభుత్వం G.O.Ms.No.275 F&P తేది:08-08-1997 ద్వారా ఉత్తర్వులు జారీచేసింది.

🆘 AP స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్-1996 లోని రూలు.30 ప్రకారం సస్పెన్షన్ ఉన్న ఉద్యోగి క్రమశిక్షణా చర్యల గురించి విచారణ పూర్తికాకముందే ఏ కారణము చేతనైన తన పదవికి రాజీనామా చేసిన యెడల అట్టి రాజీనామా అంగీకరించకూడదు

🚣రెండు సం॥ కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్ లో ఉన్న ఉద్యోగి యొక్క క్రమశిక్షణా చర్యలు పెండింగ్లో పెడుతూ వెంటనే సర్వీసలోకి పునరుద్దరించవలెనుకొన్ని ప్రత్యేక పరిస్థితులలలో మాత్రమే సస్పెన్షన్ కొనసాగిన్చవచ్చు
(G.O.Ms.No.526 GAD తేది:19-08-2008)

🆘 సస్పెన్షన్ కాలంలో ఉద్యోగి జీవనాధారంగా వున్న ఉద్యోగం ద్వారా జీతభత్యాలు పొందు అర్హత ఉండదు కాబట్టి,అట్టి ఉద్యోగికి జీవనాధారంగా భత్యములు చెల్లించు అవకాశం FR-53 లోని నియమ నిబంధనలకులోబడి చెల్లించే విధానాలు ప్రభుత్వం కల్పించింది.

🚣సస్పెండ్ అయిన ఉద్యోగిని తిరిగి సర్వీసులో పునరుద్దరించే Resistance)సందర్భంలో జారీచేయవలసిన ఉత్తరసర్వీసులో ప్రభుత్వం G.O.Ms.No.82 GAD తేది:01-03-1996) ద్వారా నిర్దేశించింది.

🆘 సస్పెండ్ అయిన ఉద్యోగి తాను సస్పెండ్ అయిన తర్వాత ఏ విధమైన ఉద్యోగం గాని/వృత్తి గాని/వ్యాపారం గాని యితరత్రా వ్యాపకం గాని చేయటం లేదని ధృవీకరణ పత్రము అధికారికి అందజేయవలెను

🚣జీవనాధార భత్యము సస్పెండ్ అయిన ఉద్యోగికి తిరస్కరించరాదు. జీవనాధార భత్యము(Subsistance Allowance) చెల్లింపులు తిరస్కరించటం శిక్షించదగ్గ నేరము.
(Govt.memo.no.29730/A/458/A2/FR-II/96/F&P తేది:14-10-1996)

IV సస్పెన్షన్ కాలాన్ని డ్యూటీలో లేని కాలం(Non Duty) గా పరిగణించినప్పుడు ఉద్యోగి అభ్యర్థనమేరకు సెలవుగా మార్పు (Convert) చేసినపుడు అతని సెలవు జీతములో నుంచి అతనికి ఇదివరకే చెల్లించియున్న జీవనభృతి లో మొత్తం రికవరీచేయాలి.

M ఉద్యోగిని చిన్న కారణాల వల్ల న్యాయ సమ్మతము గాని సస్పెండ్ చేసే బదులు అతనిని బదిలీచేయవచ్చు. అట్టి బదిలీ కాబడిన ఉద్యోగి బదిలీ కాబడిన కొత్త స్థానంలో చేరకుండా సెలవు పెట్టిన యెడల అట్టి సెలవు మంజూరుచేయకూడదు. (Govt.circular.memo.no.595SP/B/2000 తేది:21-09-2000 & Govt.memo.no.1733/ser.C GAD 03-08-1967)

IV ఉద్యోగులను సర్వసాధారణమైన సామాన్య కారణాలపై అనవసరంగాసస్పెండు చేయకూడదు ఆ విధంగా సస్పెండు కాబడిన ఉద్యోగికి జీవనాధార భృతి చెల్లించటమే కాకుండా,అతని సేవలు కూడా ప్రభుత్వం పోగొట్టుకుంటుంది అందువలన అనవసర కారణాల వల్ల ఉద్యోగిని సస్పెండు చేయకూడదు అని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. (Govt.memo.no.2213/ser.C/66-1 GAD తేది:30-11-1966 & memo no.4993/police-C/69-1 తేది:08-12-1969.

✍IMP GO's FROM 1975✍

--------------------------------------------

1.Go Ms No.186, Dt.23-7-1975 - Half Pay Leaves
2.Go Ms No.295, Dt.13-8-1985 - Mis Carriage Leaves - 42 Days
3.Go Ms No.374, Dt.16-3-1996 - Extra 5 days Leave for women
4.Go Ms No.214, Dt.3-9-1996 - Extra Ordinary Leave
5.Proc.No.132/E1-1/2008 Dt.7-5-2002 Preservation of EL's
6.Go Ms No.231, Dt.16-9-2005 - Paternity Leave - 15 Days
7.Go Ms No.180, Dt.29-6-2006 - Increment
8.Go Ms No.68, Dt.28-3-2011 - Medical reimbursement - Extended up to June - 2017, under Control of DEO Rs.50,000/- and above to DSE Hyd.
9.Go Ms No.52, Dt.1-4-2011 - Histerectomy Leave
10.Go Ms No.447, Dt.28-11-2013 - GPF Part final withdrawal - Non refundable fund
11.Go Ms No.23, Dt.13-8-2014 - TG Increment
12.Go Ms No.39, Dt.15-4-2015 - 50% Amount - GPF Loan&Advance
13.Go Ms No.49, Dt.27-4-2015 - TSGLI - Slab rates
14.Go Ms No.103, Dt.24-7-2015 - PHC Aloowance Rs.2000/-
15.Go Ms No.27, Dt.24-9-2015 - Education Concession fee reimbursement - For 2 Children,each one Rs.2500/-
16.Go Ms No.83, Dt.5-12-2015 - Flag fund - Non Gazetted Rs.100/- Gazetted Rs.200/-
17.Go Ms No.4, Dt.19-3-2016 - Reader Allowance - SGT - Rs.1200/pm SA - Rs.1500/-pm - Jr.Lecturers & above Rs.2000/pm
18.Go Ms No.122, Dt.11-4-2016 - Obsequies Charges - for deceased employees Rs.20,000/-
19.Go Ms No.152, Dt.4-5-2016 - Maternity Leave - 180 Days
20.Go Ms No.107, Dt.23-7-2016 - Eggs for a week(3 Eggs)
21.Go Ms No.134, Dt.1-10-2016 - MDM - Ps Level Rs.6.13 Up/Hs Level Rs.8.18 including 3 eggs

22.Go Ms No.209, Dt.21-11-2016 - Child Care Leave - 90 Days
23.Go Ms No.2529, Dt.22-11-2016 - General & Otional Holidays

IMP. EDUCATIONAL WEBSITES
----------------------------------
1.www.telangana.gov.in -  తెలంగాణ ప్రభుత్వ పోర్టల్.
2.www.projects.cgg.gov.in - పాఠశాలల వెబ్సైట్& టీచర్స్  ID నంబర్.
3.www.treasury.telangana.g  ov.in -ట్రెజరీ వెబ్సైట్.
4.www.apgli.gov.in -GLI వెబ్సైట్.
5.www.education.nic.in -కేంద్ర విద్యా శాఖ.
6.www.dme.ap.nic.in -మెడికల్ రీఎంబర్స్మెంట్ వెబ్సైట్.
7.www.ncert.nic.in -ncert వెబ్సైట్.
8.www.bsetelangana.org -ఎ స్సెస్సి&ప్రభుత్వ పరీక్షల వెబ్సైట్.
9.www.ncte.india.org -ncte వెబ్సైట్.
10.www.manabadi.com -పరీక్ష ఫలితాల వెబ్సైట్.
11.www.cra.nsdl.com -cps వెబ్సైట్.
12.goir.telangana.gov.in -ప్రభుత్వ ఉత్తర్వుల వెబ్సైట్.
13.ehf.telangana.nic.in -ఆరోగ్య కార్డుల వెబ్సైట్.
14.zpgpf.telangana.nic.in - జెడ్పీజీపీఎఫ్ వెబ్సైట్.

[9:18 AM, 10/20/2016] +91 97036 65487: సందేహాలు సమాధానాలు🤔 🤔సందేహం:-పాత పెన్షన్ ఉద్యోగిపదవీ విరమణ/ అకాల మరణం చెందిన సందర్భంలో ఎలాంటి  ప్రయోజనాలు పొందుతారు :

👉సమాధానం:-కొత్త పెన్షన్ వారికి అవకాశం లేకుండా పాత పెన్షన్ లో ఆర్థిక లబ్ది ఉన్న వాటిని, వాటిని ఎలా గణిస్తారో మీ ముందుంచుతాను. చేసిన సర్వీస్ ని యూనిట్ల ప్రకారం లెక్కిస్తారు. ఆరు నెలలకు ఒక యునిట్ చొప్పున లెక్కించాలి. చివరగా మిగిలిన నెలలు రోజులకు గాను 3నెలలు దాటితే ఒక యునిట్ గా లెక్కించాలి.
అకాల మరణం పొందిన సందర్భంలో :

👉డెత్ గ్రాట్యూటి : ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే క్రింది విధంగా గ్రాట్యుటీ చెల్లించబడును.

👉ఎ) సర్వీస్ ఒక సంవత్సరం పూర్తికాకుండానే ఉద్యోగి మరణిస్తే 3 సంవత్సరాల అర్హత గల సర్వీస్ కు అర్హతగల గ్రాట్యుటీ ఇవ్వబడును.

👉బి) సర్వీస్ 1 సంవత్సర కాలం పూర్తి చేసి 5 సంవత్సర కాలం పూర్తిగా కాకుండా మరణిస్తే 9 ఏండ్ల సర్వీసుకు లెక్కకట్టి చెల్లిస్తారు.

👉సి) సర్వీస్ 5 సంవత్సర కాలం పూర్తి చేసి 18 సంవత్సర కాలం పూర్తిగా కాకుండా మరణిస్తే 18 ఏండ్ల సర్వీసుకు లెక్కకట్టి చెల్లిస్తారు.

👉డి) సర్వీస్ 18 సంవత్సర కాలం పూర్తి చేసి మరణిస్తే చేసిన సర్వీసుకు లెక్కకట్టి చెల్లిస్తారు.

👉Formula :
(Last drawn (Pay+DA) X Qualifying Service Half Units)
4
👉* (RPS 2015 ప్రకారం గరిష్ట పరిమితి 12 లక్షలు)
ఫ్యామిలీ పెన్షన్ : ఉద్యోగం చేస్తూ కాని రిటైర్ అయిన తరువాత గాని ఉద్యోగి మరణించినచో వారి భార్య / భర్త లేదా అర్హత గల కుటుంబ సభ్యులకు ఇచ్చు పెన్షన్ ను కుటుంబ పెన్షన్ అంటారు.

👉i. సర్వీస్ 7 సంవత్సరాలు పూర్తి కాకుండా చనిపోయినచో అతని కుటుంబ సభ్యులలో అర్హులకు ఉద్యోగి చివరగా పొందిన మూలవేతనంలో 30% ఫామిలీ పెన్షన్ చెల్లిస్తారు. ఆరోజు ఉన్న కరువు భృతి ని కలిపి చెల్లిస్తారు.

👉ii. సర్వీస్ 7 సం॥లు పూర్తి చేసి పదవీ విరమణ కాకుండా ఉద్యోగి మరణించినచో కుటుంబ సభ్యులలో అర్హులకు మొదటి 7సం॥ లు ఉద్యోగి చివరగా పొందిన మూలవేతనంలో 50% (మరణించిన ఉద్యోగి వయసు 65 సంవత్సారాలు మించకుండా), 7 సంవత్సరాల తరువాత జీవించి ఉన్నంత వరకు చివరినెల జీతంలో 30% చొప్పున ఇవ్వబడును. ఆరోజు ఉన్న కరువు భృతి ని కలిపి చెల్లిస్తారు.

👉1. సాదారణ పదవీ విరమణ/ స్వచ్ఛంద పదవీ విరమణ సందర్భంలో :
👉రిటైర్ మెంట్ గ్రాట్యీటీ : 5 సం॥ ల సర్వీస్ వేయిటేజ్ తో కల్పి ప్రతి 6 నెలల సర్వీస్ కి ఒక యూనిట్ చొప్పున మొత్తం యూనిట్స్ ని లెక్కించగా వచ్చిన యూనిట్లను గరిష్ఠం గా 66 యునిట్లతో చివరగా డ్రా చేసిన బేసిక్ పే మరియు డి.ఎ ను గణించి 4 తో భాగించగా వచ్చిన రూపాయలను RPS 2015 ప్రకారం గరిష్ఠం గా 12లక్షల వరకు చెల్లిస్తారు.
✏Gratuity Formul : Last drawn(Pay+DA) X Half Yearly Service Units
4

✏సర్వీస్ పెన్షన్ : 5 సం॥ ల సర్వీస్ వేయిటేజ్ తో కల్పి ప్రతి 6 నెలల సర్వీస్ కి ఒక యూనిట్ చొప్పున మొత్తం యూనిట్స్ ని లెక్కించగా వచ్చిన యూనిట్లను గరిష్ఠం గా 66 యునిట్లను తేసుకొవాలి. ఆరోజు ఉన్న కరువు భృతి ని కలిపి చెల్లిస్తారు.

✏Service Pension Formula: Last Pay drawn X Half Yearly Service Units
2 X 66

✏ఫ్యామిలీ పెన్షన్ : రిటైర్ అయిన తరువాత ఉద్యోగి మరణించినచో వారి భార్య / భర్త లేదా అర్హత గల కుటుంబ సభ్యులకు ఇచ్చు పెన్షన్ ను కుటుంబ పెన్షన్ అంటారు. పెన్షనర్ గా ఉండి మరణిస్తే పదవీ విరమణ తేది నుండి 7సం॥ ల కాలము లేదా మరణించిన సర్వీస్ పెన్షనర్ కు 65సం॥ వయసు పూర్తయ్యే తేది వరకు ఏది ముందయితే అంతవరకు చివరినెల జీతంలో 50% తరువాత జీవించి ఉన్నంత వరకు చివరినెల జీతంలో 30% చొప్పున ఇవ్వబడును. ఆరోజు ఉన్న కరువు భృతి ని కలిపి చెల్లిస్తారు.

✏Commutation of Pension: ఉద్యోగికి మంజూరయిన పెన్షన్ లో కొంతభాగాన్ని గరిష్ఠంగా 40% అమ్ముకొని దానికి బదులుగా ఒకేసారి మొత్తాన్ని పొందే సౌకర్యం ఉంది. కమ్యుటేషన్ పొందిన తేది నుండి 15సం॥ ల పాటు కమ్యుటేషన్ చేసిన భాగం పెన్షన్ తగ్గింపు చేసి చెల్లిస్తారు కాని కరువు భృతి ని మొత్తం పై కలిపి చెల్లిస్తారు. ఇది ఉద్యోగి ఐచ్ఛికం మాత్రమే తప్పని సరికాదు. ఇది బ్యాంకుజా నుండి దాదాపు 8.5% వడ్డికి అప్పు తీసుకుని చెల్లించినట్టు గా ఉంటుంది. ఇలాంటి అవకాశం కూడా కొత్త పెన్షన్ వారికి అవకాశం లేదు.
🤔సందేహం:-CPS ఉద్యోగి పదవీ విరమణ పొందేరోజు ఎంత చెల్లిస్తారు? పెన్షన్ ఎలా చెల్లిస్తారు? ఏఏ రకమైన పెన్షన్ చెల్లిస్తారు?

👉సమాధానం:-GOMS. No.. 62 తేది 07.03.2014 ప్రకారం ఖాతాదారుడు స్వచ్ఛంద పదవీ విరమణ, పదవీ విరమణ, అకాల మరణం మూడు సందర్భాలలో ఖాతా నుండి డబ్బును తిరిగి పొందగలరు.

1).స్వచ్ఛంద పదవీ విరమణ సందర్భంలో : ఉద్యోగి స్వచ్ఛంద పదవీ విరమణ పొందినప్పుడు తన ఖాతా లో ఉన్న మొత్తంలో నుండి 80% ను నెలవారీ పెన్షన్ గా ఇవ్వడానికి Annuity Service Providers లో ఎంచుకున్న రకానికి చెందిన పెన్షన్ అంద చేస్తారు. 20% నిదిని చెల్లిస్తారు. మొత్తం నిది 1 లక్ష లోపు ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

2).సాదారణ పదవీ విరమణ సందర్భంలో : ఉద్యోగి పదవీ విరమణ పొందినప్పుడు తన ఖాతా లో ఉన్న మొత్తంలో నుండి 40% ను నెలవారీ పెన్షన్ గా ఇవ్వడానికి Annuity Service Providers లో ఎంచుకున్న రకానికి చెందిన పెన్షన్ అంద చేస్తారు. 60% నిదిని చెల్లిస్తారు. మొత్తం నిది 2 లక్షల లోపు ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

3).అకాల మరణం పొందిన సందర్భంలో : ఉద్యోగి ఖాతా లో ఉన్న మొత్తం (100%) ను నామినికి(లకు) చెల్లిస్తారు.

* నిర్ణిత శాతంలలో చేతికి ఇచ్చే సొమ్ముకు ఇన్ కమ్  టాక్స్ మినహాయింపు లేకపోవడం  ఇబ్బందికరం.

* PFRDA సర్క్యులర్ PFRDA/2015/27/EXIT/2 తేది 12. 11.2015 ప్రకారం తేది 01.04.2016 నుండి CPS అమౌంట్ ని విత్ డ్రా చేయడం కోసం అప్లై చేయడం కేవలం (except death cases) ఆన్లైన్ ద్వారా మాత్రమే చేయాలి. ప్రస్తుతానికి నెలవారిగా పెన్షన్ చెల్లించడానికి  5 Annuity Service Providers గా నియామాకం చేశారు అవి.

1)  Life Insurance Corporation of India
2).HDFC Life Insurance Co. Ltd
3). ICICI Prudential Life Insurance Co. Ltd
4).SBI Life Insurance Co Ltd
5).Star Union Dai-ichi Life Ins. Co. Ltd

డిఫాల్ట్ Annuity ప్రొవైడర్ గా SBI ని తీసుంటున్నారు.
పెన్షన్ చెల్లించడానికి నియామకం చేసిన ఐదు అన్యుటి సర్వీస్ ప్రొవైడర్స్ లో ప్రభుత్వ రంగ సంస్థలయిన SBI మరియు LIC లను పరిశీలనకు తీసుకునగా SBI వారు 15 రకాల పెన్షన్ లను LIC వారు 10 రకాల పెన్షన్ లను వివిధ వయసుల వారిగా అందిస్తున్నారు, మనం పెట్టే పెట్టుబడికి 1లక్ష రూపాయలకు నెలవారిగా ఆయా వయసువారికి పెన్షన్ గా చెల్లించే మొత్తము తేది 03.03.2016 నాటి విలువలు క్రింది టేబుల్ లో ఉన్నాయి.

🤔సందేహం:-CPS ఉద్యోగి పదవీ విరమణ/ అకాల మరణం చెందిన   సందర్భం లో ఎలాంటి  ప్రయోజనాలు పొందుతారు :

👉సమాధానం:-పైన చెప్పిన  టేబుల్ లో ఎంచుకున్న పెన్షన్ చెల్లిస్తారు, సాదారణ పదవీ విరమణ అయిన సంధర్బంలో 60% CPS నిధిని, స్వచ్ఛంద పదవీ విరమణ అయిన సందర్బంలో 20% CPS నిధిని చెల్లిస్తారు. గ్రాట్యూటి ని ప్రస్తుతం చేల్లించడం లేదు, గ్రాట్యూటి అనేది ఉద్యోగులకు వాళ్ళు చేసిన సేవలకు భాహుమానంగా ఇచ్చేది దీనిని ప్రైవేట్ సెక్టార్ లో కూడా చెల్లిస్తున్నారు కాని CPS ఉద్యోగులకు గ్రాట్యూటి సదుపాయం లేకపోవడం గర్హనీయం. దీనికోసం మొదటినుండి మన TSUTF రాష్ట్ర శాఖ ప్రాతినిద్యం చేసింది. ఉద్యోగి అకాల మరణం చెందిన  సందర్బంలో వారి ఖాతా లో జమ అయిన మొత్తం నిధిని చెల్లిస్తారు.                 👉కాని కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన పామిలీ పెన్షన్ చెల్లించడం లేదు. మిగితా బెనిఫిట్స్ పాత పెన్షన్ విధానం లో లాగే ఖాతా లో జమ ఉన్న EL/HPL ఎన్ క్యాష్ మెంట్, GIS కింద జమచేసిన అమౌంట్ కాని ఆకాల మరణం పొందిన సందర్బంలో GIS కింద జమచేసిన అమౌంట్ తో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ అమౌంట్ ను APGLI అమౌంట్ ను మొ|| వాటిని చెల్లిస్తారు.
🤔సీపీఎస్ గురించి వివరణ🤔
(9603243595-Madhavi)
mail:districttreasurykarimnagar@gmail.com

ఉద్యోగ విరమణానతరం ప్రతినెల ఉద్యోగికి/ తనపైన ఆదారపడిన వారికి చెల్లించే జీవన భృతికి అప్పటివరకు ఉన్న విధానం లో కాకుండా అప్పటి NDA ప్రభుత్వం వారు 2001-02 బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగులకు ఉద్యోగ విరమణానంతరం ఇచ్చే పెన్షన్లో మార్పు చేయడానికి బి.కె భట్టాచార్య నేతృత్వంలో హైపవర్ కమిటిని ఏర్పాటు చేసి, వారి ప్రతిపాధనలను తేది 23.08.2003 రోజున ఆమోదించి తేది 01.01.2004 నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానం అమల్లోకి తీసుకువచ్చింది. అప్పటి వరకు ఉద్యోగి వాటా ఏమి చెల్లించకుండా పొందే పెన్షన్ కి బదులు ఉద్యోగి వాటాగా బేసిక్ పే మరియు డి.ఎ ల మొత్తం పై 10% నిధిని జమ చేస్తే అంతే మొత్తంలో ప్రభుత్వ వాటా చెల్లించేలా నూతన విదానాన్ని అమలులోకి తెచ్చింది. ఈ పెన్షన్ నిదిని National Pension System (NPS) Trust వారు National Securities Depository Limited (NSDL) ద్వారా షేర్ మార్కెట్ లో పెట్టి తదుపరి పదవీ విరమణ సమయంలో సర్వీస్ మొత్తం లో ఉద్యోగి మరియు ప్రభుత్వ వాటా మొత్తం నిధిలో నిర్ణిత శాతంలో Anuity ప్లాన్ లలో పెట్టి నెలవారీ పెన్షన్ చెల్లిస్తారు. దీనికోసం Pension Fund Regulatory and Development Authority (PFRDA) ను ఏర్పాటు చేసారు. ఈ నూతన పెన్షన్ విదానాన్ని మిగితా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారి ఆర్థిక పరిస్థితిని భట్టి అమలు చేయొచ్చు అని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం కంటే ముందుగానే తమిళనాడు మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు నూతన పెన్షన్ అమలు చేస్తుండగా, కేవలం పచ్చిమ బెంగాల్ మరియు త్రిపురా రెండు రాష్ట్రాలు మాత్రమే పాత పెన్షన్ ఇస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ. చంద్రబాబు నాయుడు గారు కూడా పెన్షన్ సంస్కరణ (Pension Reform) లో భాగంగా అప్పటివరకు పెన్షనర్ లకు చేల్లించే ఖరువు భృతిని (Dearness Relief) 2001 నుండి నిలుపుదల చేసినాడు. వై.ఎస్. రాజశేకర్ రెడ్డి గారు 2004 సాధారణ ఎన్నికలలో హామీ ఇచ్చి ఆరు విడుతల ఖరువు భృతిని విడుదల చేసి పెన్షన్ తో డి.ఆర్ చెల్లించే విదానం కొనసాగించారు. ఒకవేళ 6 నెలలకు ఒకసారి పెంచే ఖరువు భృతిని చెల్లించడము నిలిపివేసి, ప్రతి 5సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ రివైస్ చేయడం ఆపేస్తే పాత పెన్షన్ పరిస్థితి కొత్త పెన్షన్ కంటే అద్వాన్నంగా ఉండేది.

మిగతా అన్ని రాష్ట్రాలు వేరు వేరు తేదిలలో నుండి ఈవిదానాన్ని అమలుచేస్తూ National Pension System (NPS) Trust లో చేరి తమ రాష్ట్ర ఉద్యోగుల పెన్షన్ నిదిని NSDL ద్వారా షేర్ మార్కెట్ లో పెడుతున్నారు. కాని తమిళనాడు రాష్ట్రం CPS ముందునుండి అమలు చేస్తున్నా వారి నూతన పెన్షన్ నిదిని NPS Trust లో చేరని కారణంగా వారి వద్దే ఉన్నాయి. తమిళనాడు రాష్ట్ర ఉద్యోగ సంఘాల నిరసనల మేరకు పాత పెన్షన్ కొనసాగించడానికి ఉన్న సాధ్యాలను పరిశీలించడానికి ఆరాష్ట్ర ప్రభుత్వం హైపవర్ కమిటి ని ఏర్పాటు చేసారు. త్వరలో వారికి పాత పెన్షన్ పునరుద్దరిస్తారని ఆశిస్తూ... అది ఇతర రాష్ట్రాల వారికి మార్గాధర్శకంగా ఉంటుందని ఆశిస్తున్నాము. ఈ నూతన పెన్షన్ విధానాన్ని అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ 653, 654, 655 తేది 22.09.2004 ప్రకారం తేది 01.09.2004 నుండి ఉద్యోగంలో చేరిన వారికి కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం (CPS) ని అమలు చేస్తూ, GPF సదుపాయాన్ని తీసివేసారు, బేసిక్ పే మరియు డి.ఎ ల మొత్తం పై 10% ఉద్యోగివాటాగా అంతే మొత్తంలో ప్రభుత్వ వాటాను కలిపి సి.పి.యస్ ఖాతాకు పెన్షన్ నిదిగా జమచేస్తుంది.

ఖాతా నిర్వహణకు దాదాపు 2009 వరకు ట్రెజరీ ఐడి పై కట్ చేశారు తదుపరి CPS ఖాతా నిర్వహణ కు సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (CRA), నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) రూపొందించిన పెర్మనెంట్ రిటైర్మెంట్ ఎకౌంటు (PRAN) ను దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఖాతా నెంబర్ గా జారి చేస్తారు. CPS నిదిని SBI పెన్షన్ ఫండ్ స్కీం నందు 34%, LIC పెన్షన్ ఫండ్ స్కీం నందు 34% మరియు UTI పెన్షన్ ఫండ్ స్కీం నందు 32% గా పెట్టుబడి పెడుతున్నారు. దాదాపు 2010 సంవత్సరం వరకు జీతంలో కట్ అయిన అమౌంట్ కు మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పటివరకు వారి వారి ఖాతా లలో జమ కాలేదు. దీనికోసం PRTU -TS రాష్ట్ర శాఖ ప్రభుత్వానికి, ఆర్థికశాఖకి విన్నవించడం జరిగింది. జి.ఓ 226 తేది 29.09.2011 ప్రకారం 01.04.2009 నుండి 31.03.2011 వరకు మరియు జి.ఓ 142 తేది 17.06.2013 ప్రకారం 01.04.2011 నుండి సి.పి.యస్ లబ్దిదారుడి వాటా మరియు ప్రభుత్వ వాటా రెండింటి మొత్తాన్ని ఖాతాలో జమ చేసేంత వరకు జరిగిన ఆలస్యానికి సంవత్సరానికి 8% చొప్పున
వడ్డి ఖాతా దారుడి ఖాతాలో జమచేయాలి.

ప్రత్యేక ఆకస్మిక సెలవుల(Spl.Casual Leave) గురించిన సమాచారం సంబంధిత ఉత్తర్వులతో...

ఫండమెంటల్ రూలు-85 రూలింగ్ 4 లోని అనుబంధం-VII ఐటమ్ 11 లో విశదీకరించారు.

ఉద్యోగి వ్యక్తిగత ప్రయోజనాలతో సంబంధం లేకుండా ప్రత్యేక ఆకస్మిక సెలవు మంజూరుచేయవచ్చు.

ఈ ప్రత్యేక ఆకస్మిక సెలవు సాధారణ,యాదృచ్ఛిక సెలవు 15 రోజులకు అదనంగా మంజూరుచేయవచ్చు.

క్యాలెండర్ సం॥లో 7 రోజులకు మించకుండా ప్రత్యేక సాధారణ సెలవు వాడుకోవచ్చు.
(G.O.Ms.No.47,Fin తేది:19-02-1965)

సాధారణ సెలవు నిల్వయున్నపటికి Spl.CL వాడుకోవచ్చు.Spl.CL ఇతర సాధారణ సెలవుదినాలతో కలిపి 10 రోజులకు మించకుండా వాడుకోవాలి.

రక్తదానం చేసిన ఉద్యోగికి ఒకరోజు Spl.CL ఇవ్వబడుతుంది.
(G.O.Ms.No.137 M&H తేది:23-2-1984)

పురుష ఉద్యోగులు వేసక్టమి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంలో వారికి ఆరు రోజులకు (6) మించకుండా ఆకస్మిక సెలవు మంజూరుచేస్తారు.ఒకవేళ అట్టి ఆపరేషన్ ఏ కారణంచేతనైన ఫలించనియెడల మెడికల్ అధికారి సర్టిఫికెట్ ఆధారంగా మరల ఆరు(6) రోజులు మంజూరుచేయవచ్చు.
(G.O.Ms.No.1415 M&H తేది:10-06-1968)
(G.O.Ms.No.257 F&P తేది:05-01-1981)

మహిళా ఉద్యోగులు ట్యూబెక్టమి  ఆపరేషన్ చేయించుకున్న సందర్భంలో వారికి పధ్నాలుగు రోజులకు (14)మించకుండా ఆకస్మిక సెలవు మంజూరుచేస్తారు.
ఒకవేళ అట్టి ఆపరేషన్ ఏ కారణంచేతనైన ఫలించనియెడల మెడికల్ అధికారి సర్టిఫికెట్ ఆధారంగా మరల పధ్నాలుగు(14) రోజులు మంజూరుచేయవచ్చు.
(G.O.Ms.No.1415 M&H తేది:10-06-1968)
(G.O.Ms.No.124 F&P తేది:13-04-1982)

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స భార్య చేయించుకున్నచో ఆమెకు సహాయం చేయుటకు ఉద్యోగి అయిన భర్తకు ఏడు(7) రోజుల ప్రత్యేక ఆకస్మిక సెలవు మంజూరుచేస్తారు.
(G.O.Ms.No.802 M&H తేది:21-04-1972)

మహిళా ఉపాధ్యాయులు గర్భనిరోధక సాధనం(LOOP) అమర్చుకున్నరోజు ఒక(1) రోజు ప్రత్యేక ఆకస్మిక సెలవు మంజూరుచేస్తారు.
(G.O.Ms.No.128 F&P తేది:13-04-1982)

ఇద్దరికంటే తక్కువ పిల్లలున్నప్పుడు,ఆపరేషన్ తరువాత మగ,ఆడ పిల్లలందరూ చనిపోయినపుడు రీకానలైజేషన్ చేయించుకునే మహిళా ఉద్యోగికి 21 రోజులు లేదా అవసరమైన రోజులు ఏది తక్కువైతే ఆమేరకు మంజూరుచేస్తారు.
(G.O.Ms.No.102 M&H తేది:19-02-1981)

మహిళా ఉద్యోగి హిస్టరెక్టమి ఆపరేషన్(గర్భసంచి తొలగింపు) శస్త్రచికిత్స చేయించుకున్న సందర్భంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ సిఫారసుమేరకు 45 రోజుల ప్రత్యేక ఆకస్మిక సెలవు మంజూరుచేస్తారు.
(G.O.Ms.No.52 F&P తేది:01-04-2011)

మహిళా ఉద్యోగులు గర్భవిచ్చితి(Medical Termination of Pragnancy) తర్వాత Salpingectomy(గర్భాశయనాళం తొలగింపు) ఆపరేషన్ చేయించుకున్నచో సందర్భంలో పద్నాలుగు(14) రోజులకు మించకుండా ప్రత్యేక ఆకస్మిక సెలవు పొందవచ్చు.
(G.O.Ms.No.275 F&P తేది:15-05-1981)

చట్టబద్దంగా గాని,అప్రయత్నంగా గాని గర్భస్రావం(Abortion) జరిగినచో 6 వారాల సెలవు మంజూరుచేయబడును.
(G.O.Ms.No.762 M&H తేది:11-08-1976)

పురుష ఉద్యోగులకు భార్య ప్రసవించినపుడు 15 రోజుల పితృత్వ సెలవు మంజూరుచేస్తారు.
(G.O.Ms.No.231 తేది:16-09-2005)

ప్రభుత్వ గుర్తింపు కలిగి సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం గల ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలకు చెందిన జిల్లా ప్రధాన బాధ్యులకు సంఘ కార్యకలాపములకు  హాజరగు నిమిత్తం అదనంగా 21 రోజుల స్పెషల్ క్యాజువల్ సెలవు మంజూరు సదుపాయం కలదు.
(G.O.Ms.No.470 GAD తేది:16-09-1994)
(G.O.Ms.No.1036 GAD తేది:29-11-1995)

*ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులు,*

సర్వీసులో ఉండి చనిపోయిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం Rs.20,000 చెల్లిస్తారు.
(G.O.Ms.No122 తేది:11-04-2016)

మరణించిన ఫామిలీ మరియు సర్వీసు పెన్షనర్లందరికీ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఒకనెల పెన్షన్ లేదా Rs.20,000 చెల్లిస్తారు.పెన్షనర్ కన్నా ముందే మరణించే భార్యకు కూడా మొత్తాన్ని చెల్లిస్తారు.
(G.O.Ms101 తేది:21-04-2015)

ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం Rs.10,000 చెల్లిస్తారు.
(G.O.Ms.No.38 తేది:28-05-2013)

ఫామిలీ పెన్షనర్ చనిపోతే కుటుంబంలో ఎవరూ లేనిచే వారసులకు చెల్లిస్తారు.
(G.O.Ms.No.136 తేది:29-06-2011)

నాన్ గజిటెడ్ ఉద్యోగులు,ఉపాధ్యాయుల పిల్లలకు LKG నుండి ఇంటర్ వరకు Rs.2500 ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తారు.
(G.O.Ms.No.27 తేది:24-09-2015)

ప్రాధమిక,ప్రాధమికోన్నత,ఉన్నత పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అలవెన్స్ చెల్లిస్తారు.
(G.O.Ms.No.56 తేది:02-05-2015)

ఉద్యోగులుగా పనిచేయు భార్య,భర్తల
ఇద్దరిలో ఎవరో ఒకరికి మాత్రమే Rs.7500 వడ్డీలేని ఫెస్టివల్ అడ్వాన్స్ మంజూరు చేస్తారు.
(G.O.Ms.No.39 తేది:15-04-2015)

PHC Allowance బేసిక్ పే పై 10% లేదా max Rs.2000 మంజూరుచేస్తారు.
(G.O.Ms.No.103 తేది:24-07-2015)

అంధ ఉపాధ్యాయులకు రీడర్ అలవెన్స్ మంజూరుచేస్తారు.
(G.O.Ms.No.04 తేది:19-03-2016)

*FUNDAMENTAL RULES*

# F.R. 12(a) 1 శాశ్వత పోస్ట్ లోకి ఇద్దరూ, అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులను ఒకే సారి నియమించరాదు.

#F. R. 12(బి) ఒక govt employee ని ఒకే సారి 2 లేక అంతకంటే ఎక్కువ పోస్ట్ లలో నియమించరాదు.

# F. R. 12(c) ఉద్యోగి లీవ్ లో ఉంటే ఆ పోస్ట్ లో మరొకరిని appoint చేయకూడదు.

#F. R. 15(b) ఉద్యోగి 1 డే కూడా మెడికల్ లీవ్ పెట్టుకోవచ్చు.

#F. R. 18 govt appoint చేస్తే తప్ప, ఏ employee కి ఒకే సారి 5y కంటే ఎక్కువ సెలవు మంజూరు చేయకూడదు.

#F. R.18(a) 1y కంటే ఎక్కువ కాలం పర్మిషన్ లేని సెలవు లో ఉంటే, అతను రాజీనామా చేసినట్లు లెక్క.

#F.R.18(బి) పర్మిషన్ ఉన్నా /పర్మిషన్ లేకుండా 5y కంటే ఎక్కువ కాలం లీవ్ లో ఉంటే అతను జాబ్ కి రాజీనామా చేసినట్లు లెక్క.

#F. R.18(c) 5y కంటే ఎక్కువ కాలం ఫారిన్ సర్వీస్ లో ఉన్నపుడు అతను జాబ్ కి రాజీనామా చేసినట్లు లెక్క.
PRTU CHINTHAKANI
#F. R.22(a) ప్రస్తుత పోస్ట్ విధుల కన్నా ఎక్కువ ప్రాధాన్యత విధులు గల పోస్ట్ లోకి నియమించబడినప్పుడు ప్రస్తుత వేతనం కంటే నూతన స్కేలు లో పై స్టేజి వద్ద స్థిరీకరి0చబడుతుంది.

#F. R.22(a)(iv) ఒక ఉద్యోగి APPSC ద్వారా మరొక పోస్ట్ కి సెలెక్ట్ అయినపుడు పాత పోస్ట్ లోని వేతనాన్కి తక్కువ కాకుండా కొత్తగా ఎంపిక ఐన పోస్ట్ లో వేతనం స్తిరీకరి0చబడును.కొత్త ఉద్యోగం లో చేరిన తేదీ నుంచి 1y తరువాత మాత్రమే ఇంక్రిమెంట్ ఇవ్వబడును.ఇక పాత పోస్ట్ లోని ఇంక్రిమెంట్ డేట్ పోతుంది.

#F. R.22(B) ఒక పోస్ట్ నుండి మరొక పోస్ట్ కి పదోన్నతి పొందినప్పుడు, కింది పోస్ట్ లో పొందుతున్న వేతనానికి ఒక notional increment కలిపి వచ్చిన వేతనాన్ని ప్రమోషన్ పోస్ట్ స్కేల్ లో పై స్టేజి వద్ద నిర్ణఇ0చాలి.పదోన్నతి వచ్చిన ఉద్యోగి 2 రకాల వేతన స్తిరీకరణ కై ఆప్షన్ కలిగి ఉంటాడు.అవి (a)పదోన్నతి వచ్చిన తేదీ (b)కింది పోస్ట్ లో ఇంక్రిమెంట్ తేదీ కి ఆప్షన్ ఇచ్చుకోవటం.

#F. R.24👉 వార్షిక ఇంక్రిమెంట్ యధాలాపంగా వస్తుంది. ఉద్యోగి ప్రవర్తన సంతృప్తి కరంగా లేకపోతే ఆతని ఇంక్రిమెంట్ అపి వేయవచ్చు.ఇలా అపి వేస్తూ ఉత్తర్వులు ఇచ్చినప్పుడు,అలా ఎంతకాలం అపి వేస్తున్నారో అలాగే with cumulative లేదా with out cumulative effect అన్న విషయం ఉత్తర్వుల లో తెలుపవలెను.

Ex👉 ఒక ఉద్యోగి 1.6.10న ఇంక్రిమెంట్ తీసుకున్న తరువాత పనిష్మెంట్ గా 2 ఇంక్రిమెంట్ లు ఆపారు అనుకుందాం.
(a)with cumulative effect👉ఈ విధంగా చేస్తే 1.6.13 నకు ఒకే ఒక ఇంక్రిమెంట్ వస్తుంది.
(b)with out cumulative effect👉ఈ విధంగా చేస్తే 1.6.13 నకు 3 వార్షిక increment లు వస్తాయి.అంటే 2 వార్షిక increments arrears కోల్పోయినట్లు.

# F. R.26👉 ఇంక్రిమెంట్ కి పరిగణింపబడే సర్వీస్ కి సంబందించిన షరతులు ఉన్నాయి.
👉ఒక టైం స్కేల్ లో పని చేసిన కాలం ఇంక్రిమెంట్ కి లెక్కించబడుతుంది.
👉ఐతే జీత నష్టపు సెలవు పెట్టి ఉంటే అంతకాలం వార్షిక ఇంక్రిమెంట్ వాయిదా పడుతుంది.
👉180 రోజుల వరకు వైద్య కారణాల తో జీత నష్టపు సెలవు వాడు కొన్నపుడు ఇంక్రిమెంట్ తేదీ వాయిదా పడకుండా ఉత్తర్వులు ఇచ్చే అధికారము Head of department లకు ఇవ్వబడినది.

#F.R.26(a)👉ఏదయినా పరీక్ష పాస్ అయినందు వల్ల ఉద్యోగికి ఏదయినా హక్కు లేదా మినహాఇంపు వచ్చినట్లయితే ఆ సౌలభ్యం చివరి పరీక్ష మరుసటి తేదీ నుండి మంజూరు అయినట్లు గా భావించాలి.

👉కొత్తగా ఉద్యోగం లో చేరిన లేదా ప్రమోషన్ పోస్ట్ లో చేరిన ఉద్యోగికి ఆతని వార్షిక ఇంక్రిమెంట్ 12 నెలల కాలం పూర్తి కాకుండానే మంజూరు అవుతుంది.
Ex: 19.12.73 నాడు ఉద్యోగం లో చేరిన ఉద్యోగి మొదటి వార్షిక ఇంక్రిమెంట్ 1.12.74 నకే మంజూరు అవుతుంది.
👉ఒక ఉద్యోగి రిటైర్ ఐన తేదీ మరుసటి రోజు వార్షిక ఇంక్రిమెంట్ తేదీ ఉన్నపుడు pentionery benifits కోసం notional మంజూరు అయినట్లు భావించి లెక్కించాలి.
👉ఐతే లీవ్ encashment వంటి వాటికి ఇది వర్తించదు.

#F. R.44👉 ఉద్యోగి లీవ్ లో ఉన్నపుడు 4 నెలల వరకు HRA పూర్తి గా మంజూరు చేయవచ్చును.అర్ధ లేదా పూర్తి వేతన సెలవు మీద వున్న ఉద్యోగి HRA, అతడు సెలవు మీద వెళ్ళేటప్పటి వేతనం మీద లెక్కించబడుతుంది.

# F.R.49👉 govt ఒక ఉద్యోగి ని temporary గా 2 పోస్ట్ లకి నియమించవచ్చును.

#F.R.49(a)👉 ఈ విధంగా 2 పోస్టులు చూస్తున్నప్పుడు ఏది ఎక్కువ వేతనం కలిగి ఉంటుందో, ఆ వేతనం మంజూరు చేయవచ్చు.
👉 ఉద్యోగిని అదనపు పోస్ట్ ను కూడా నిర్వహించమన్నపుడు మొదటి 3 నెలల వేతనం లో 1/5 భాగం ,next 3 నెలలు 1/10 భాగం అలవెన్సు చెల్లించబడుతుంది.

*అర్ధవేతన సెలవులు*
*(HALF PAY LEAVES)*

ఈ సెలవుల ప్రస్తావన AP Leave Rules నందు 13,18,23 నందు పొందుపరచారు.

సర్వీసు రెగ్యులరైజ్ అయిన తరువాత నియామక తేది నుండి ప్రతి సం॥ కి 20 రోజుల అర్ధవేతన సెలవు జమచేయబడుతుంది.

సం॥ నకు కొన్ని రోజులు తక్కువైనను ఈ సెలవు రాదు.
*(G.O.Ms.No.165 Dt:17-08-1967)*

ఈ సెలవు జమచేయుటకు డ్యూటీ కాలముతో పాటు అన్ని రకాల సెలవుల పై వెళ్ళిన కాలాలను కూడా పూర్తి సం॥ సర్వీసు క్రింద పరిగణిస్తారు.

అర్జిత (Earned Leave) మాదిరి జనవరి నెల మొదట,జూలై నెల మొదట తేదిన అర్ధవేతన సెలవు జమచేయరు.సం॥ సర్వీసు పూర్తి చేసిన తర్వాతనే సగం జీతపు సెలవు ఖాతాకు జమచేస్తారు.

అర్ధవేతన సెలవు రెండు రకాలుగా మంజూరు చేస్తారు.
1 వైద్య ధృవపత్రం ఆధారంగా(Medical Certificate)
2 స్వంత వ్యవహారాలపై (Private Affairs)

సంపాదిత సెలవు నిల్వయున్నను అర్ధవేతన సెలవు వాడుకోవచ్చును.

ఇంక్రిమెంట్లు,సర్వీసుకు ఎటువంటి ఆటంకం కలగదు.

వైద్య కారణముల పై అర్ధవేతన సెలవు పెట్టి పూర్తి జీతం పొందుటను *కమ్యూటెడ్ సెలవు* అందురు.సెలవు పెట్టిన రోజులకు రెట్టింపు రోజులు అర్ధజీతపు సెలవు ఖాతా నుండి తగ్గిస్తారు.
*{APLR 15(B) & 18(B}*

కమ్యూటెడ్ సెలవును 180 రోజుల నుండి 240 రోజులకు పెంచనైనది.
*(G.O.Ms.No.186 Dt:23-07-1975)*

సర్వీసు మొత్తంలో 480 రోజుల అర్ధజీతపు సెలవుల స్థానంలో 240 రోజుల పూర్తి జీతం పొందవచ్చు *{Rule 15(B}*

ఇలా వాడుకోగా మిగిలిన సెలవులను అర్ధజీతంతో మాత్రమే వాడుకోవాలి.

వైద్యకారణాల పై సెలవు పొందాలంటే Form-A,B లను సమర్పించాలి.

వ్యక్తిగత అవసరాలకు అర్ధవేతన సెలవును వినియోగించుకున్నచో
వేతనం,డి.ఏ సగము మరియు అలవెన్సులు పూర్తిగా చెల్లిస్తారు.
*(Memo No.3220/77/A1/PC-01/05 Dt:19-02-2005)*
*(Memo No.14568/63/PC-1/A2/2010 Dt:31-01-2011)*

అర్ధవేతన సెలవు 180 రోజులు దాటినచో HRA,CCA లు చెల్లించబడ వు.

క్యాన్సర్,మానసిక జబ్బులు,కుష్టు,క్షయ, గుండె జబ్బు, మూత్రపిండాల వైఫల్యం వంటి దీర్ఘకాల వ్యాధులకు చికిత్స పొందుతున్న వారు సంబంధిత వైద్య నిపుణుడి ధృవపత్రం ఆధారంగా 6 నెలల గరిష్ట పరిమితితో తన ఖాతాలో నిల్వయున్న అర్ధవేతన సెలవులను వినియోగించుకుని పూర్తివేతనం పొందవచ్చును.
*(G.O.Ms.No.386 Dt:06-09-1996)*
*(G.O.Ms.No.449 Dt:19-10-1976)*

వ్యాధిగ్రస్తులకు 8 నెలల వరకు HRA,CCA లు పూర్తిగా చెల్లిస్తారు.
*(G.O.Ms.No.29 Dt:09-03-2011)*

ఎట్టి పరిస్థితులలోనూ *కమ్యూటెడ్ సెలవును* HPL గా మార్చుకొనుటకు వీలులేదు.
*(G.O.Ms.No.143 Dt:01-06-1968)*

ఇట్టి సెలవు వినియోగించుకున్న తర్వాత ఉద్యోగి తిరిగి డ్యూటీలో చేరాలి.కాని ఏ కారణం చేతనైనా రాజీనామా చేయుటకు గాని,లేక పదవీ విరమణ చేయుటకు గాని సిద్ధపడినట్లయితే అట్టి సందర్భాలలో అంతకుముందే మంజూరైన కమ్యూటెడ్ సెలవును సగం జీతం సెలవుగా మార్చి అధికంగా పొందిన సెలవు జీతం అట్టి ఉద్యోగి నుండి తిరిగి రాబట్టాలి.

సెలవు పెట్టి తిరిగి డ్యూటీలో చేరకముందే ఉద్యోగి మరణించినా కమ్యూటెడ్ సెలవు మరియు సగం జీతం సెలవు జీతాలలో తేడాను అట్టి ఉద్యోగి నుండి తిరిగి వసూలు చేయనవసరం లేదు.
*(G.O.Ms.No.33 F&P Dt:29-01-1976

*వాలంటరీ రిటైర్మెంట్:*
*(స్వచ్ఛంద పదవీ విరమణ)*

➡ వాలంటరీ రిటైర్మెంట్ కొరకు 20 సం॥ అర్హత గల సర్వీసు పూర్తి చేసినవారు 3 నెలల ముందుగా తానున్న పోస్టుకు నియామకము చేయు అధికారికి నోటీసు ఇవ్వాలి.

➡ వాలంటరీ రిటైర్మెంట్ అనుమతికై ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నట్టు, డ్యూటీ చేయుటకు అర్హత కలిగినట్లు ఇద్దరు వైద్యులచే (Civil Surgeons) సర్టిఫికెట్ సమర్పించాలి.

➡ అనారోగ్యం,ఉన్నత విద్యాభ్యాసమునకు పెట్టిన జీతనష్టపు సెలవు తప్ప,మరే ఇతర జీతనష్టపు సెలవు అర్హత గల సెలవుగా పరిగణించబడదు.

➡ అధికారి ఐచ్ఛిక రిటైర్మెంట్ కు అనుమతి ఇచ్చిన తర్వాత పదవీ విరమణ చేయాలి.

➡ గ్రాట్యూటీ మాత్రము 20 సం॥ వచ్చేదే ఇస్తారు.కుటుంబ పెన్షన్,కమ్యూటేషన్ సౌకర్యాలు ఉంటాయి.
*(A.P.R.P Rule 1980 Rule 43(5)*
*(G.O.Ms.No.413 F&P Dt:29-11-1977)*

➡ వాలంటరీ రిటైర్మెంట్ పొందువారికి (ఇతర కారణాలపై) కారుణ్య నియామక సౌకర్యం వర్తించదు.

➡ వాలంటరీ రిటైర్మెంట్ కు వైద్య పరీక్షలు అవసరం లేదు.

➡ 20 సం॥ సర్వీసు కలిగి యుండి వాలంటరీ రిటైర్మెంట్ చేయు ఉద్యోగి ఇంకను 5 సం॥ మించి సర్వీసు ఉంటే 5 సం॥ వెయిటేజి కలుపుతారు.5 సం॥ లోపు సర్వీసు ఉంటే అంతకాలం మాత్రమే సర్వీసు వెయిటేజి కలుపుతారు.దాని ఆధారంగానే పెన్షన్ లెక్కిస్తారు.

*ఇంక్రిమెంట్లు-రకాలు:*

♦ ఒక సంవత్సర కాలము పాటు సంతృప్తికరంగా సేవలందించిన ఉద్యోగికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని వార్షిక ఇంక్రిమెంట్లు అందురు.

♦ ఒక ఉద్యోగిపై ఆరోపణలు చార్జిషీటు పెండింగ్ లో ఉంటే తప్ప ఆ ఉద్యోగి వార్షిక ఇంక్రిమెంటు నిలపరాదు.

♦ APFC లోని ఫారం-49 లో డ్రాయింగ్ అధికారి ఇంక్రిమెంట్ ధృవపత్రంపై సంతకం చేసి వేతన బిల్లుకు జతపరచకపోతే ,ప్రభుత్వ ఉద్యోగికి ఇంక్రిమెంటు చెల్లించారు.
*(G.O.Ms.No.212 Fin Dt:16-05-1961)*

♦ నెల మధ్యలో ఇంక్రిమెంట్ తేది ఉంటే అదే నెల మొదటి తేదికి మార్చబడుతుంది.
*(G.O.Ms.No.133 Fin Dt:13-05-1974)*
*(G.O.Ms.No.546 Edn Dt:05-07-1974)*

♦ DSE ఉత్తర్వులు 3781/74 Dt:13-22-1974 ప్రకారం దండన క్రింద ఇంక్రిమెంట్లను నిలిపివేసిన కేసులలో ఇంక్రిమెంట్లు దండన సమాప్తమైన తేది నుండి మంజూరు చేయబడతాయి/పునరుద్ద రించబడతాయి.

♦ ఉద్యోగి సెలవులో ఉన్నప్పుడు ఇంక్రిమెంట్లు మంజూరు చేయరాదు. డ్యూటీలో చేరిన తరువాతే మంజూరుచేయాలి.
*(Memo.No.49463 Dt:06-10-1974)*

♦ ఉద్యోగి మొదటి వార్షిక  ఇంక్రిమెంట్ 12 నెలలు పూర్తికాకుండానే మంజూరు చేయబడుతుంది.
*Eg: ఒక ఉద్యోగ నియామక తేది 28-12-2012 సదరు ఉద్యోగి మొదటి    ఇంక్రిమెంట్ 01-12-2013 న మంజూరు అవుతుంది.*

♦ నెల ఆఖరి రోజు సాయంత్రం నూతనంగా సర్వీసులో చేరినవారు తరువాత నెల మొదటి తేది నుండి జీతమునకు అర్హులు.జీతం తీసుకున్న నెలయే ఇంక్రిమెంట్ తేది అవుతుంది.

♦ వార్షిక ఇంక్రిమెంట్ కు లెక్కించబడిన కాలమే అప్రయత్న పదోన్నతి పథకం(AAS) స్కేళ్ళ మంజూరుకు పరిగణించబడుతుంది.

🔶 *ఇంక్రిమెంట్ కు పరిగణింపబడు కాలము* 🔶

-ఒక వేతన స్కేలు లో ఉద్యోగి చేసిన డ్యూటీ కాలం.

-అన్ని రకాల సెలవులు(జీత నష్టపు సెలవు తప్ప)

-డిప్యూటేషన్ పై పనిచేసిన కాలము.

-అనుమతించబడిన మేరకు జాయినింగ్ కాలం.

-పై పోస్టులో గడిపిన కాలం క్రింది పోస్టులో ఇంక్రిమెంట్ కు పరిగణించబడుతుంది.

-ప్రభుత్వ సెలవులు మరియు వెకేషన్ కాలం.

- ఉద్యోగం చేస్తూ పొందిన శిక్షణా కాలం (డ్యూటీ గా పరిగణించబడి నప్పుడు మాత్రమే)

*ఇంక్రిమెంటునకు పరిగణింపబడని కాలం*

-జీతనష్టపు సెలవు ఇంక్రిమెంట్ కు పరిగణించబడదు.సదరు సెలవు వాడుకున్న రోజులు ఇంక్రిమెంటు వాయిదా పడుతుంది.
- *జీతనష్టపు సెలవు వాడు కొన్నానూ ఇంక్రిమెంటు వాయిదా పడని సందర్భము:*

- వైద్య కారణాలపై,శాస్త్ర,సాంకేతిక ఉన్నత విద్యకై ఇంకా ఉద్యోగ పరిధిలో లేని కారణాలపై జీతనష్టపు సెలవు వాడుకొన్ననూ 6 నెలల వరకు సెలవు కాలాన్ని ఇంక్రిమెంటుకు లెక్కించు అధికారం ప్రభుత్వ శాఖాధిపతులకు ఇచ్చింది(ఉపాధ్యాయుల విషయంలో కమిషనర్ మరియు విద్యా సంచాలకుల వారు)
*(FR-26(2)) & G.O.Ms.No.43 F&P Dt:05-02-1976)*

- 6 నెలల కంటే ఎక్కువ జీతనష్టపు సెలవు వాడుకున్న సంధర్భాలలో ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవాలి.

*ఇంక్రిమెంట్లు నిలుపుదల సందర్భాలు:*

-తప్పుడు ప్రవర్తనా,విధి నిర్వహణలో అలక్ష్యం కారణంగా క్రమశిక్షణా చర్యగా ఉద్యోగి వార్షిక ఇంక్రిమెంట్లు 2 రకాలుగా నిలుపుదల చేయవచ్చును.

*Without Cumulative Effect:*
FR-24(1) ప్రకారం కేవలం ఒక సం॥ మాత్రమే నిలుపుదల చేసి తదుపరి ఇంక్రిమెంట్ తేది నాడు విడుదలచేస్తారు.అంటే సదరు ఉద్యోగి ఒక సం॥ పాటు లేదా అంతకన్నా తక్కువ కాలం ఏరియర్స్ పోగొట్టుకుంటారు.

*With Cumulative Effect:*
దీన్ని అమలుచేసే ముందు విచారణాధికారిని నియమించాలి.సదరు ఉద్యోగి తన వాదనను వినిపించేందుకు అవకాశం ఇవ్వాలి.ఉద్యోగికి చార్జిషీటు అందించడమే కాకుండా ఏ సాక్ష్యాధారాల ప్రకారం ఉద్యోగిపై ఆరోపణ చేయబడినదో కూడా అందించాలి.ఈ శిక్ష ప్రకారం ఉద్యోగి శాశ్వతంగా ఇంక్రిమెంటు కోల్పోతాడు